సంక్షిప్త వార్తలు

బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య

– మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి

చిన్నశంకరంపేట(మెదక్): యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ నాయకుడు, మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్యాలయంపై దాడికి నిరసనగా పిలుపునిస్తే మా నాయకులను, కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేసి నిర్బంధించడం ఎంత వరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో నిరసనలు వ్యక్తం చేసే హక్కుకూడా లేదా అన్నారు. ప్రభుత్వం తీరు మార్చుకోకుంటే ప్రజా ఆగ్రహం చవి చూడాల్సి వస్తుందని హెచ్చరించారు.

పాడెమోసిన చెరుకు శ్రీనివాస్‌రెడ్డి



నార్సింగి కాంగ్రెస్ మండలాధ్యక్షుడి భౌతికకాయాన్ని మోస్తున్న దుబ్బాక కాంగ్రెస్ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ అంత్యక్రియలు ఆదివారం అశ్రునయనాల మధ్య జరిగాయి. దుబ్బాక కాంగ్రెస్ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆయన భౌతికకాయానికి నివాళులర్పించి పాడెను మోశారు. పార్టీలకు అతీతంగా నాయకులు అంతిమయాత్రలో పాల్గొని నివాళులర్పించారు. మాజీ జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మల్లేశంగౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్లు ప్రవీణ్, పోతరాజ్ రమణ, రాజేందర్‌రెడ్డి, రాజేశ్, బాల్‌రాజ్‌గౌడ్, గోవర్ధన్, రామాయంపేట మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రామ్‌చందర్‌గౌడ్, యాదగిరి, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులతో పాటు మండలంలోని మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు పాల్గొని నివాళులర్పించారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం



రేగోడ్(మెదక్): మాట్లాడుతున్న పీసీసీ సభ్యుడు మున్నూరు కిషన్

కొల్చారం(నర్సాపూర్): క్రీడలతో మానసిక ఉల్లాసం ఉంటుందని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మల్లేశంగౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని రంగంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో ఆర్పీఎల్ సీజన్–4 క్రికెట్ పోటీలను వేడుకగా ప్రారంభించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి ఈ పోటీలకు ప్రైజ్ మనీ ప్రకటించగా, గ్రామానికి చెందిన కీర్తిశేషులు మద్దెల దశరథం జ్ఞాపకార్థం బహుమతులను అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఎనగండ్ల గ్రామంలో క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి.

రేగోడ్‌లో..

రేగోడ్(మెదక్): మండల కేంద్రం రేగోడ్‌లో ఆదివారం పీసీసీ సభ్యుడు మున్నూరు కిషన్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ శ్యాంరావు కులకర్ణి స్వామి వివేకానంద విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. చదరంగం తదితర క్రీడా పోటీలను నిర్వాహకులు యువకుల కోసం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్ఐ పోచయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఎస్. దిగంబర్‌రావు, గ్రామాధ్యక్షుడు శంకరప్ప, పీఏసీఎస్ చైర్మన్ రాజుయాదవ్, మాజీ ఎంపీటీసీలు అనిత రామాగౌడ్, నర్సింలు, కోఆప్షన్ మాజీ సభ్యుడు చోటుమియా, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజుకు చేరిన దీక్షలు



దీక్షలకు మద్దతు ప్రకటిస్తున్న బీజేపీ నాయకుడు విజయకుమార్

నిజాంపేట(మెదక్): మండలంలోని నస్కల్, నందగోకుల్, చల్మెడ రహదారిని బాగు చేయించాలని డిమాండ్ చేస్తూ పలు గ్రామాల ప్రజలు చేపట్టిన దీక్షలు ఆదివారం నాటికి రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ జెడ్పీటీసీ విజయకుమార్ దీక్షా శిబిరానికి హాజరై తమ మద్దతు ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రెండేళ్లుగా కంకర పరిచిన రోడ్డుపై ప్రయాణంతో ప్రజలు అనేక అవస్థల పడుతున్నారని ఆరోపించారు. రోడ్డు నిర్మాణం పనులు మధ్యలో నిలిచిపోయినా ప్రభుత్వం ఎంతమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో తాము పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టగా, నిధులు మంజూరు చేసిందని గుర్తు చేశారు. ఇకనైనా ప్రభుత్వం రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు చేయకపోతే పార్టీ పరంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గంగాయిపల్లిలో ఆరాధన ఉత్సవాలు

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని గంగాయిపల్లిలోని సద్గురు ఓం ఫాజిల్ నగర్ చిష్తి 43వ ఆరాధన ఉత్సవాలకు సిద్ధమైంది. ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 15 నుంచి 17 వరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ నిర్వాహకుడు నర్సింలు చిష్తి తెలిపారు. 15న ఖవ్వాలి, గంధారాధన, గంధలేపనం, 16న దీపారాధన, ఖవ్వాలి, పుష్పాలంకరణ, 17న వేదాంత హారతి, ఖురాన్, భజన, అన్నదానం ఉంటుందని తెలిపారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

చిన్ననాటి స్నేహితుల ఆర్థికసాయం



ఆర్థికసాయం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

శివ్వంపేట(నర్సాపూర్): ఆపదలో ఉన్న స్నేహితుడి కుటుంబానికి బాల్య స్నేహితులు ఆదివారం చేయూతనిచ్చారు. మండల పరిధిలోని గోమారం ఉన్నత పాఠశాలలో 2000–2001 పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల్లో ఒకరైన పెద్దగొట్టిముక్ల గ్రామానికి చెందిన మస్కూరి రవి అనారోగ్యంతో నెల రోజుల క్రితం మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న బాల్య మిత్రులు రూ.32 వేల పోగుచేసి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఇంద్రేష్, నర్సింగ్‌గౌడ్, లక్ష్మణ్‌చారి, నర్సింలు, నాగరాజు, అంజనేయులు, హనుమంతు, రాజు, తిరుపతి, యాదగిరి, బాబు, తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా 'ఇళ్ల' సర్వే

- పైలట్ ప్రాజెక్టు కింద 5వ వార్డు
- నిర్లక్ష్యంగా అధికారుల తీరు
- అయోమయంలో ప్రజలు



ఐదవ వార్డులో సర్వే చేస్తున్న వార్డు ఆఫీసర్ (ఫైల్)

నర్సాపూర్: ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కోసం పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన వార్డులో సర్వేను అధికారులు పూర్తి చేయలేదు. దీంతో వార్డు ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ అధికారులు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం ఇళ్లు లేని కుటుంబాలను గుర్తించేందుకు గత ఏడాది నవంబరు నెలలో జిల్లాలో ఒక గ్రామ పంచాయతీతో పాటు నర్సాపూర్ మున్సిపాలిటీలోని ఐదవ వార్డును ఎంపిక చేసి, పైలట్ ప్రాజెక్టు కింద సర్వే చేశారు. వార్డులో సర్వే కొనసాగుతున్న సమయంలోనే జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, అన్ని మున్సిపాలిటీల్లోని అన్ని వార్డుల్లో సర్వే చేపట్టారు. ఇదిలా ఉండగా నర్సాపూర్ మున్సిపాలిటీలోని పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన వార్డులో సర్వేను అధికారులు పూర్తి చేయకపోవడం గమనార్హం. పట్టణంలోని అన్ని వార్డుల్లో సర్వే పూర్తి చేసినప్పటికీ పైలట్ ప్రాజెక్టులో అసంపూర్తిగా మిగిలింది. ఐదో వార్డులో 232 ఇళ్లు ఉండగా, 176 ఇళ్ల సర్వే పూర్తి చేయగా, 56 ఇళ్ల సర్వే ఇంకా చేపట్టలేదు. వార్డులో సర్వే పూర్తి చేయకపోవడంతో సర్వే చేయని ప్రాంతంలోని ప్రజలు తమకు ఇందిరమ్మ ఇళ్లు రావేమోనని ఆందోళన చెందుతున్నారు. వార్డులో అధిక భాగంతో పాటు పట్టణంలోని 14 వార్డుల్లో సర్వే పూర్తి చేసిన అధికారులు తమ ప్రాంతంలో ఎందుకు సర్వే చేయరని, మిగిలిపోయిన వార్డుకు చెందిన ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా వార్డులోని పలువురు మున్సిపల్ కమిషనర్ రామకృష్ణరావును కలిసి సర్వే చేయించాలని కోరగా, ఆయన నుంచి సరైన జవాబు రాకపోవడంతో కలెక్టర్‌ను కలిసినా.. ప్రయోజనం లేదని వార్డు ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు.

సర్వే చేయకపోవడం విచారకరం



తన వార్డును పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన అధికారులు వార్డు మొత్తం సర్వే చేయకపోవడం విచారకరం. వార్డులో సుమారు మూడో వంతు సర్వే చేసి ఇంకా ఒక వంతు సర్వే చేయలేదు. దీంతో ప్రజలు తమకు ఇందిరమ్మ ఇళ్లు వస్తాయా రావా అని పేదలు ఆందోళన చెందుతున్నారు. అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. అధికారుల తీరుతో పైలట్ ప్రాజెక్టుకు అర్థం మారిపోయింది. వార్డులో మిగిలిన ఏరియాలో సర్వే పూర్తి చేయాలని అధికారులను కోరినా ప్రయోజనం లేకుండా పోయింది. ప్రజల ఇబ్బందులను గుర్తించి సర్వే పూర్తి చేయాలి.

– సురేశ్, ఐదో వార్డు కౌన్సిలర్, నర్సాపూర్

డేటా రానందున నిలిచిన సర్వే



మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డులో ఇళ్లులేని కుటుంబాలను గుర్తించేందుకు ఐదో వార్డును పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి సర్వే చేపట్టాం. కాగా ఇటీవల ఆన్‌లైన్ డేటా రానందున సర్వేను నిలిపివేశాం. ఆన్‌లైన్ డేటా రాగానే మిగిలిన ప్రాంతంలో సర్వే చేపడుతాం. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

– రామకృష్ణరావు, మున్సిపల్ కమిషనర్

చాముండేశ్వరి అమ్మవారికి పూజలు



కొడిపల్లి(నర్సాపూర్): నల్లపోచమ్మదేవికి పూజలు చేస్తున్న భక్తులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): చాముండేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించామని ఆలయ అర్చకులు తెలిపారు. ఆదివారం మండలంలోని చిట్కుల్ శివారులో మంజీరా తీరాన వెలసిన చాముండేశ్వరి అమ్మవారికి ప్రీతికరమైన కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. భక్తులు అమ్మవారికి ప్రదక్షిణలు చేసి, ఒడిబియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు అర్చకులు తీర్థ, ప్రసాదాలు వితరణ చేశారు.

తునికి నల్లపోచమ్మదేవి ఆలయంలో..

కొడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి నల్లపోచమ్మదేవి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం ఉదయం దేవాదాయ శాఖ ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌స్పెక్టర్, ఆలయ ఇన్‌చార్జి ఈఓ రంగారావ్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శివప్ప, రాజేష్, విష్ణుష్ నల్లపోచమ్మకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు బోనాలు సమర్పించి ఒడిబియ్యం పోశారు. కుంకుమార్చనలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. దీంతో పాటు పలువురు భక్తులు అమ్మవారికి తలనీలాలు సమర్పించి, వాహనాలకు పూజలు చేయించారు. ఆలయ జూనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, ఆలయ సిబ్బంది భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు.

ఆరాధన ఉత్సవాలు

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని గంగాయిపల్లిలోని సద్గురు ఓం ఫాజిల్ నగర్ చిష్తి 43వ ఆరాధన ఉత్సవాలకు సిద్ధమైంది. ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 15 నుంచి 17 వరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ నిర్వాహకుడు నర్సింలు చిష్తి తెలిపారు. 15న ఖవ్వాలి, గంధారాధన, గంధలేపనం, 16న దీపారాధన, ఖవ్వాలి, పుష్పాలంకరణ, 17న వేదాంత హారతి, ఖురాన్, భజన, అన్నదానం ఉంటుందని తెలిపారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

కనులపండువగా గోదారంగనాథస్వామి కల్యాణం



కల్యాణంలో భక్తులు

హవేళిఘణాపూర్(మెదక్): మండల పరిధిలోని కూచన్‌పల్లి గ్రామంలో కూచాద్రి వేంకటేశ్వరాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గోదారంగనాథస్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు నవీన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజల అనంతరం కల్యాణమహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో మెదక్ పట్టణంతో పాటు ఆయా గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

నేడు వెల్మకన్నలో..

కొడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మకన్నలోని రాయగిరి వేంకటేశ్వరాస్వామి ఆలయంలో సోమవారం గోదాదేవి రంగనాయకస్వామి కల్యాణం నిర్వహిస్తామని ఆలయ అర్చకుడు సాయి ప్రసాద్, ఆలయ భజన మండలి సభ్యులు తెలిపారు. మధ్యాహ్నం 12.15గంటలకు కల్యాణ మహోత్సవం ప్రారంభం అవుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.

ముగ్గుల పోటీలు



కూచారంలో అందమైన రంగవల్లులు వేస్తున్న యువతులు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కూచారం గ్రామంలో నేచర్ ఐకాన్ యూత్, గ్రామస్తుల ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మహిళలు, యువతులు అందమైన ముగ్గులు వేశారు. విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనర్సింలుగౌడ్, సంతోష్, ఉదయ్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లుట్లలో ..

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామానికి చెందిన బుర్ర మురళీగౌడ్ మిత్రబృందం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాఘువరెడ్డి, చంద్రశేఖర్, ప్రభు, లక్ష్మయ్య, నగేష్, శంకర్, కర్ణాకర్ రెడ్డి, శంకర్, సతీష్, దినేష్ ఉన్నారు.

వేణుగోపాలుడి ఆలయం.. ఉత్సవాలకు సిద్ధం

దుబ్బాక: మాండవ్య నదీతీరాన హరిహర క్షేత్రంగా విరాజిల్లుతున్న కూడవెల్లి రామలింగేశ్వరస్వామి ఆలయం సంక్రాంతి ఉత్సవాలకు సిద్ధమైంది. ప్రతియేటా ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం, భోగి పండుగ రోజున వేణుగోపాలస్వామి ఆలయంలో గోదా రంగనాయస్వామి కల్యాణం, సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహిస్తారు. సోమవారం కల్యాణం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు అర్చకుడు శేషాభట్టార్ శ్రీనివాసాచార్య తెలిపారు.

స్టాపర్లు ఏర్పాటు చేయండి



పోలీసు అధికారులకు వినతిపత్రం అందిస్తున్న సుధీర్‌గౌడ్

నర్సాపూర్: పట్టణంలోని ఎస్‌బీఐ చౌరస్తా వద్ద స్టాపర్లు ఏర్పాటు చేసి, ప్రమాదాలు నివారించాలని జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి సుధీర్‌గౌడ్ కోరారు. ఆయన ఆదివారం సీఐ జాన్‌రెడ్డి, ఎస్ఐ లింగంలకు వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్‌వైపు నుంచి వస్తున్న వాహనాలు అతి వేగంతో రావడంతో చౌరస్తా వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని నివారించేందుకు స్టాపర్లు ఏర్పాటు చేయాలన్నారు. అతి వేగంగా వెళ్లే వాహనదారులకు జరిమానా విధించాలని సుధీర్‌గౌడ్ కోరారు. అలాగే ఎస్‌బీఐ చౌరస్తా వద్ద పలు మార్గాల్లో స్టాపర్లు ఏర్పాటు చేయాలని జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు ఆనంద్‌కుమార్ అధికారులను కోరారు. ఆయన మాట్లాడుతూ.. చౌరస్తా మీదుగా వేగంగా వాహనదారులు వెళ్లడంతో ప్రమాదాలు జరిగి చాలా మంది గాయాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలు నివారించేందుకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆనంద్‌కుమార్ కోరారు.

వైభవంగా మల్లికార్జున స్వామి కల్యాణం



కల్యాణ మహోత్సవంలో భ్రమరాంబికా సమేత మల్లికార్జునస్వామి



అగ్నిగుండాలు తొక్కుతున్న ఒగ్గు కళాకారులు భక్తులు

గొల్లపల్లిలో కొనసాగుతున్న ఉత్సవాలు

నర్సాపూర్ రూరల్: మండలంలోని గొల్లపల్లిలో వెలిసిన భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, గండదీపాలు, పురోహితులు హరి ప్రసాద్ శర్మ, అర్చకులతో వేద మంత్రాల మధ్య కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఒగ్గు కళాకారుల ఆధ్వర్యంలో అగ్నిగుండాలు, ఆలయ ధర్మకర్త వాల్దాస్ మల్లేశ్‌గౌడ్, అరవింద్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. సాయంత్రం బండ్లు బోనాల ఊరేగించారు. గొల్లపల్లితో పాటు పరిసర గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి ఒడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. జాతర ఉత్సవాలకు ఆయా పార్టీల నాయకులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. నిర్వాహకులు నాయకులను సన్మానించారు. కార్యక్రమంలో కృష్ణ, నవీన్‌గౌడ్, ఉదయగౌడ్ బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాలు



కాళ్లకల్‌లో లక్ష్మీనర్సింహస్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్న నర్సారెడ్డి



శివ్వంపేట(నర్సాపూర్): లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకుంటున్న భక్తులు

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కాళ్లకల్ గ్రామంలో లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాల సందర్భంగా మాజీ సర్పంచ్ మల్లేశ్, మాజీ ఎంపీటీసీ లావణ్య దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ఆలయంలో ఆలయ అర్చకుడు నవీన్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, వనభోజనాలు కార్యక్రమాన్ని నిర్వహించారు.

సికింద్లాపూర్‌లో..

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని సికింద్లాపూర్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ధనుర్మాస పూజ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఆదివారం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకున్నారు. కొండపై నున్న స్వామివారిని కాలినడకన వెళ్లి దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.



రామాయంపేటలో వివేకానందుడి చిత్రపటంతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



నర్సాపూర్‌లో స్వామి వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

వివేకానందుడి అడుగుజాడల్లో నడవాలి

జిల్లా వ్యాప్తంగా ఆదివారం స్వామి వివేకానంద జయంతిని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి బీజేపీ నాయకులు, ఆయా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ.. వివేకానందున్ని ఆదర్శంగా తీసుకోవాలని, భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పారని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో అందరూ పయనించాలని తెలిపారు.



శివ్వంపేట(నర్సాపూర్): పిల్లుట్లలో..



కొడిపల్లి(నర్సాపూర్): వెల్మకన్నలో ..



నిజాంపేటలో..



మనోహరాబాద్(తూప్రాన్): పర్కిబండలో..



కొల్చారంలో..



తూప్రాన్‌లో ..



వెల్దుర్తిలో నివాళులర్పిస్తున్న యువకులు

దయనీయమైన స్థితిలో చేనేత కుటుంబాలు

రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య

దుబ్బాక: చేనేత కార్మికుల కుటుంబాలు దయనీయమైన పరిస్థితుల్లో అల్లాడుతున్నాయని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. ఇటీవల నీలకంఠ సంఘం ఎన్నికల్లో గెలుపొందిన నూతన కమిటీని ఆదివారం ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా దుబ్బాకలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చేనేత పరిశ్రమపై ఆధారపడ్డ కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయి ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతపైనే ఆధారపడ్డ నీలకంఠ సమాజం అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం బోడ శ్రీహరి, కాల్వ శ్రీనివాస్, బ్రహ్మేందర్, దుబ్బరాజం, రాజేశ్వర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, సంగం ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

మిరుదొడ్డి(దుబ్బాక): పితృవియోగంతో బాధపడుతున్న విలేకరి నరేశ్‌ను వెంకటయ్య పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ నేత సతీశ్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు తదితరులు పాల్గొన్నారు.